# ప్రజాజ్యోతి

నల్లగొండ-సూర్యాపేట యాదాద్రి భువనగిరి

మంగళవారం | 23 | ఏప్రిల్ | 2024 పేజీలు: 6


## కేసీఆర్ పర్యటన వేళ... మిర్యాలగూడ 'బిఆర్ఎస్'కు భారీ షాక్

మాజీ మున్సిపల్ చైర్మన్, పట్టణ ప్రధాన కార్యదర్శి, కౌన్సిలర్ ల రాజీనామా


కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్ రెడ్డికి భేషరతుగా మద్దతు ప్రకటన

2



# ప్రజాస్వామ్యం బతకాలంటే కాంగ్రెస్ గెలవాలి

- సన్నహాక సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



హాలియా,ఏప్రిల్22(ప్రజా జ్యోతి) : భారతదేశంలో ప్రజాస్వామ్యం బతకాలంటే కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని భారీ నీటి పారుదల శాఖ,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.సోమవారం సాయంత్రం నాగార్జునసాగర్ పార్లమెంటరీ కార్యకర్తల సన్నాహాక సమావేశంలో ఉద్వేగంగా ప్రసంగించారు. స్థానిక ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వస్తే రాజ్యాంగం ప్రమాదంలో పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.మోడీ మతతత్వ విధానాలకు గుణపాఠం చెప్పి చిత్తుచిత్తుగా ఓడించాలన్నారు. నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి కుందూరు రఘువీరారెడ్డిని భారత దేశంలోనే 542 నియోజకవర్గాల్లో ఏ నియోజకవర్గంలో రానంత భారీ మెజార్టీతో మీ అభిమాన నాయకుడు రఘువీరారెడ్డి గెలవబోతున్నాడని చెప్పారు. 75 ఏళ్ల స్వాతంత్ర్యంలో ఎన్నడు కూడా మన

..మిగతా 2లో



## ఐతబోయిన లింగయ్య గౌడ్‌కు నివాళులర్పిస్తున్న జర్నలిస్టులు

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 22(ప్రజాజ్యోతి):టీ డబ్ల్యూ జె ఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు,సూర్యాపేట 10టీవీ రిపోర్టర్ ఐతబోయిన రాంబాబు,తండ్రి ఐతబోయిన లింగయ్య గౌడ్ ఆదివారం అనారోగ్యంతో మరణించడంతో సోమవారం పెన్ పహాడ్ మండలం నాగుల పాటి అన్నారం గ్రామంలో భౌతికకాయాన్ని పరామర్శించి పూలమాలలేసి నివాళులర్పిస్తున్న జర్నలిస్ట్ లు ఉయ్యాల నర్సయ్య,దోసపాటి అజయ్ గౌడ్ తండు వెంకన్న గౌడ్, ఎరుకలి సైదులు, రమేష్, ప్రవీణ్, తదితరులు ఉన్నారు.

## విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికాకుండ ధైర్యంగా ముందుకు పోవాలి

### జిల్లా వైద్య అధికారి పాపారావు



భువనగిరి,ఏప్రిల్ 22 (ప్రజాజ్యోతి): 10వ తరగతి మరియు ఇంటర్ పరీక్షా పలితాలు రాబోతున్న సందర్భంగా,తల్లిదండ్రులు విద్యార్థులకు జిల్లా వైద్య మరియు,ఆరోగ్య శాఖాధికారి, యాదాద్రి భువనగిరి జిల్లా డా. వై,పాపారావు సూచనలు, చేసారు.పరీక్షా ఫలితాలు వస్తున్న,సందర్భంలో ఎవరూ తొందరపడి నిర్ణయాలు తీసుకోవద్దు,జీవితము ఒక వరం క్షనికావేశంలో దానిని శూన్యం చేయరాదు.చదువు జీవితంలో,ఒక భాగం మాత్రమే చదివే జీవితం కాదు చదువు రానివారు లేదా చదువు ఫెయిల్ అయినవారువ్యాపారం చేస్తూ,జీవితంలో ఎంతో ఉన్నత స్థానం సంపాదించిన వారు ఎందరో ఉన్నారు చదువులో ఫెయిల్ అయినంత మాత్రాన జీవితము అయిపో యినట్టు కాదని ఇంకా ఎన్నో అవకాశాలు ఉంటాయని అన్నారు.ఒక్కొక్కరికి తనలో ఒక కల లేదా ఒక ఇష్టం ఉంటుంది.దానిని మీరు గుర్తించిన మీ జీవితం ఆ వైపుగా సాగిపోవచ్చు,

వెతికితే ఎన్నో అవకాశా లున్నాయి.ఫెయిల్ అయిన వారు ఎలాంటి ఒత్తిడికి గురికావద్దు.మీరు ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి వరకు లేదా 12వ తరగతివరకు ఎన్నో పరీక్షలు రాసి ఉంటారు వాటిలో ఉత్తీర్ణులైనారు ఒకటో తరగతి నుంచి,యూనిట్ టెస్ట్ లు త్రైమాసిక పరీక్షలు,అర్ధ సంవత్సర పరీక్ష లు,ప్రీ ఫైనల్ పరీక్ష లు,ఫైనల్ పరీక్ష లు,ఈ విధంగా సంవత్సరానికి 5 సార్లు పదో తరగతి వరకు అంటే 50 పరీక్షలు పాస్ అయి ఈ ఒక్క పరీక్షలో ఫెయిల్ అయినంత

..మిగతా 2లో

## పార్లమెంట్ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ వెంకట్రావు



2




## పార్లమెంట్ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలి

### - జిల్లా కలెక్టర్ వెంకట్రావు

కోదాడ టౌన్ ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి): జరగబోయే పార్లమెంట్ ఎన్నికలను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు అధికారులను ఆదేశించారు. సోమవారం కోదాడ ఆర్డీవో కార్యాలయంలో కోదాడ సెగ్మెంట్ సెక్టర్ అధికారులతో సమీక్ష సమావేశంలో మాట్లాడారు. సెక్టర్ అధికారులు తమకు కేటాయించబడిన పోలింగ్ బూతులను పర్యవేక్షించాలన్నారు. పోలింగ్ బూత్ లలో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే మాట్లాడుతూ. పోలింగ్ రోజున విధుల్లో ఉన్న సిబ్బంది పోలింగ్ పూర్తి అయ్యేంతవరకు ఉండాలి పోలింగ్ ముందు రోజున పోలీస్ సిబ్బంది వారికి కేటాయించిన రూట్ లోనే రెస్ట్ తీసుకోవాలని ఈవిఎంలో రిప్లేస్మెంట్ టీమ్స్ జాగ్రత్తగా విధులు నిర్వహించాలన్నారు. క్రిటికల్ పోలీస్ స్టేషన్లో పరిశీలించి రవి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎస్ ఎస్ టీమ్స్ జాగ్రత్తగా ఉండాలని అబ్జర్వర్ ఆకస్మికంగా పరిశీలనకు వస్తారని ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలని ఆయన తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమాలు ప్రజలు అందరు జాగ్రత్తగా ఉండాలి అన్నారు. పోలింగ్ సిబ్బందికి ఓటర్లకు ఇబ్బంది లేకుండా పోలింగ్ బూత్ల వద్ద ఏర్పాట్లను చేయాలన్నారు. ఎన్నికలు పూర్తి అయ్యేవరకు సిబ్బంది విధుల్లో ఉండాలన్నారు. ఎన్నికల నిర్వహణపై కిందిస్థాయి అధికారులతో సమీక్షలు నిర్వహించాలన్నారు. బిఎల్ఓ లను అప్రమత్తం చేస్తూ ఎన్నికలు సాఫీగా జరిగే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో ఆర్డిఓ సిహెచ్ సూర్యనారాయణ, జిల్లా ఎక్సైజ్ అధికారి లక్ష్మానాయక్, డీఎస్పీ శ్రీధర్ రెడ్డి, , ఎస్ఎల్ ఎంటీ రమేష్, సెక్టోరియల్ అధికారులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ప్రజాస్వామ్యం బతకాలంటే కాంగ్రెస్ గెలవాలి

మొదటి పేజీ తరువాయి...

పార్లమెంటరీ డెమోక్రసీ వ్యవస్థ ప్రజాస్వామ్య వ్యవస్థ ఈరోజు అంతా ప్రమాదంలో నరేంద్ర మోడీ బిజెపి వల్ల పార్లమెంటరీ డెమోక్రసీ వ్యవస్థ కుప్పకూలిపోయే ప్రమాదం ఉందని చెప్పారు.నల్లగొండ పార్లమెంటరీ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న బిజెపి బారాస పార్టీలకు డిపాజిట్లు గల్లంతవుతాయని జోస్యం చెప్పారు.భారతదేశంలో ఇండియా కూటమి అధికారంలోకి రాబోతుందని చెప్పారు.మిగిలిన 18 రోజులు ప్రతి కార్యకర్త ఉదయం సాయంత్రం రెండు గంటలు కష్టపడి పని చేసినట్లయితే రఘువీరా రెడ్డికి దేశంలోనే ఎ పార్లమెంటరీ సభ్యుడికి రానంత మెజారిటీ వస్తుందని అన్నారు. నెల్లికల్ లిఫ్ట్ ఇరిగేషన్ పథకం ఫేస్ వన్ పనులు మొదలైనవి త్వరలో 200 కోట్లు కేటాయించి 7000 ఎకరాల ఆయకట్టుకి రెండేళ్లలో పనులు పూర్తి చేసి సాగునీరు అందిస్తామని తెలిపారు. నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ కార్యకర్తలు చాలా అదృష్టవంతులు, సుదీర్ఘకాలంగా జానారెడ్డి ఈ ప్రాంత ప్రజలకి మరువలేని సేవలు అందించారని అన్నారు. ఇక ఇప్పటినుంచి యంగ్ డైనమిక్ ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి నిరంతరం మీ నియోజకవర్గ అభివృద్ధి చేస్తూ జానారెడ్డి బాటలో నడుస్తాడని చెప్పారు.భారీ మెజార్టీతో రఘువీరారెడ్డి గెలిచి ఒక మంచి ఎంపీ కాబోతున్నాడు. నాగార్జునసాగర్ నియోజకవర్గ మీ ముద్దుబిడ్డగా రాష్ట్ర చరిత్రలో నిలబడే విధంగా భారీ మెజార్టీ ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి, ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి,ఎమ్మెల్యేలు బత్తుల లక్ష్మారెడ్డి,బాలు నాయక్, డిసిసి అధ్యక్షుడు శంకర్ నాయక్ మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, ఎడవల్లి రంగ సాయి రెడ్డి,జడ్పిటిసి గాలి రవికుమార్,నందికొండ రామేశ్వరి,స్కైలాబ్ నాయక్, కాకునూరు నారాయణ గౌడ్, కుందూరు వెంకట్ రెడ్డి,చింతల చంద్రారెడ్డి,తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి,మలిగిరెడ్డి లింగారెడ్డి,మైనార్టీ సెల్ అధ్యక్షుడు మజాహర్ మొహినుద్దీన్,మండల పార్టీ అధ్యక్షులు,కౌన్సిలర్లు,సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికాకుండ ధైర్యంగా ముందుకు పోవాలి

మొదటి పేజీ తరువాయి...

మాత్రాన జీవితంలో ఓడిపో యినట్లు కాదు ఎంతో సాధించాల్సి ఉంటుంది. ఫెయిల్ అయితే వెంటనే ఇన్స్టెంట్ మరియుసప్లమెంటరీ పరీక్షలు ఉంటాయి లేదా ఏదైనా వ్యాపారం చేసుకుని జీవితాన్ని కొనసాగించాలని అన్నారు.అలాగే ఈ ప్రపంచాన్ని చూసి జీవితం అనుభ వించాలి అంతే కానీ అర్ధంతరంగా జీవితమూ సాలించవద్దని సూచించారు అదే విధంగా మీ అమ్మానాన్నలకు,అన్న దమ్ములకు, అక్క చెల్లెలు, బంధువులకు,కన్నీరు మిగిల్చవద్ద ని వారితో కలిసి జీవించాలని,దృఢంగా ఉండగలిగితేనే జీవితం లో ఏదైనా సాధించగలనని నమ్మకము ఉంటుందని అన్నారు. మీరు సాధించిన విజయాలను, గుర్తించుకొని మీకు ఇష్టమైన మరియు మీకు ధైర్యం చెప్పే వారి దగ్గరకు వెళ్లాలని మీరు జీవించడం ఎంతో ముఖ్యం అని గుర్తించాలని అన్నారు.

మంచి మిత్రులను కలిసి ఈ విషయాలను చర్చించండి కొన్ని రోజులు,గడిచిపోతే ఎవరు



గుర్తుంచుకోరు.అని గమనించాలని కడుపునిండా ఆహారం తీసుకొని నీడలో ఆటలలో,మునిగి తేలాలని నీడలో,వ్యాయామాలకు సమయం కేటాయించాలని సూచించారు జీవితము, సాలించడం కన్నా జీవించడము,ఎలానో ఆలోచించాలని మీ చుట్టు ప్రక్కల ఎంతోమంది చదువు కున్న ఫెయిల్ అయి ఏం చేస్తున్నారో చూడాలని ఒంటరిగా ఉండకూడదని మిత్రులతో బంధువులతో కలిసి ఉండాలని,అన్నారు అదే విధంగా తల్లి దండ్రులకు కొన్ని సూచనలు చేసారు. తల్లిదండ్రుల్లారా పిల్లలపై ఒత్తిడి చేయకండి చదివే ముఖ్యము కాదు దానికన్నా మీ పిల్లలే మీకు ముఖ్యమని తెలుసు కోండి మీ ఒత్తిడి వల్ల మీకు పిల్లలు లేకుండా పోతే అది తీరని లోటు అని గుర్తించండి ఎవరో మెచ్చుకుంటారని, హేళన చేస్తారని వారి గూర్చి ఆలోచించకండి మీ గూర్చి మీ పిల్లల గూర్చి ఆలోచించాలి పిల్లలకు,ఈ సమయంలోనే మీరు ధైర్యం చెప్పాలి అండగా నిలబడాలి వారిని నిలుపు కోవాలి చేయి జారితే మీకు మీ పిల్లలు దూరమై పోతారు మానసికంగా,మరియు ఏమైనా,ఒత్తిడిలు ఉన్నట్లయితే మీ పిల్లలను డాక్టర్ ప్రీతి స్వరూప్ సైకియాట్రిక్ జిల్లా ఆసుపత్రి భువనగిరిలో ఉంటారు వారిని సంప్రదించి

మీ సమస్యలకు పరిష్కారము చూసుకోండి లేదా టోల్ ఫ్రీ నెంబర్,14416కు ఫోన్ చేసినట్లయితే మీ సమస్యలకు పరిష్కారము దొరుకుతుందని అన్నారు.

## కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో కిండర్ గార్డెన్ గ్రాడ్యుయేషన్ సెర్మని

### ఘనంగా నిర్వహించిన స్కూల్ యాజమాన్యం...

### మెరిట్ స్టూడెంట్స్ ను అభినందించిన సీఈఓ శ్రీనివాస్ రెడ్డి

దేవరకొండ,ఏప్రిల్ 22 (ప్రజాజ్యోతి) దేవరకొండ పట్టణంలోని స్థానిక కృష్ణవేణి టాలెంట్ స్కూల్ నందు కిండర్ గార్డెన్ గ్రాడ్యుయేషన్ ప్రోగ్రాం ను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన కృష్ణవేణి టాలెంట్ స్కూల్ సీఈవో శ్రీనివాస్ రెడ్డి,డైరెక్టర్ రఘువీరా చారి హాజరయ్యారు. సీఈఓ శ్రీనివాస్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని, నేటి బాలలే రేపటి పౌరులు కాబట్టి తల్లిదండ్రులు విద్యార్థులను పర్యవేక్షిస్తూ సక్రమ మార్గంలో నడిపిస్తూ వారి లక్ష్యాలను చేరుకునే





విధంగా తోడ్పడాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు పట్టాలు అందించి, అభినందనలు తెలిపారు. ఇందులో భాగంగా ప్రీ ప్రైమరీ విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం డైరెక్టర్ రాజ్ కుమార్ మాట్లాడుతూ పిల్లలు చిన్న వయసు నుండే క్రమశిక్షణ నేర్చుకోవాలని గురువులను, తల్లిదండ్రులను గౌరవించాలని వారు సూచించారు. ప్రిన్సిపల్ నవీన్ గౌడ్,వైస్ ప్రిన్సిపల్ అన్వర్ హుస్సేన్ మాట్లాడుతూ పిల్లలు ఎదిగిన కొద్దీ ఒదిగి ఉండాలని వాళ్ళ ఉన్నత స్థానాలకు ఎదగాలని వారు ఆకాంక్షించారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ పర్యటన వేళ... మిర్యాలగూడ 'బిఆర్ఎస్'కు భారీ షాక్

**మాజీ మున్సిపల్ చైర్మన్, పట్టణ ప్రధాన కార్యదర్శి, కౌన్సిలర్ ల రాజీనామా**

**కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్ రెడ్డి కి భేషరతుగా మద్దతు ప్రకటన**



మిర్యాలగూడ, ఏప్రిల్ 22, ( ప్రజా జ్యోతి ): పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న సమయం... ఒకవైపు ఎన్నికల ప్రచార హోరు ఊపొందుకుంటుండగా... మరోవైపు టిఆర్ఎస్ అధినేత కెసిఆర్ ఎన్నికల ప్రచారాన్ని మిర్యాలగూడ నుండి శ్రీకారం చుడుతున్న వేళ.... మిర్యాలగూడ బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలినట్లు అయింది. మిర్యాలగూడ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మిర్యాలగూడ మున్సిపల్ మాజీ చైర్మన్ గార్లపాటి నిరంజన్ రెడ్డి, అభ్యాస్ విద్యాసంస్థల చైర్మన్, మిర్యాలగూడ 25వ వార్డు కౌన్సిలర్ వంగాల నిరంజన్ రెడ్డి, మిర్యాలగూడ పట్టణ

బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి పెద్ది శ్రీనివాస్ గౌడ్, మైనార్టీ బిఆర్ఎస్ జిల్లా సీనియర్ నాయకులు ఎండి మదార్ బాబాలు సోమవారం బిఆర్ఎస్ పార్టీ కి రాజీనామా చేసినట్లు,జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో నల్గొండ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి గెలిపించేందుకు కృషి చేస్తామని ప్రకటించారు. సోమవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తమ నిర్ణయాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా మాజీ చైర్మన్ గార్లపాటి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ఇది ఆరంభం మాత్రమేనని, బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి భారీ చేరికలు ఉంటాయన్నారు. రఘు వీర్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు తామంతా నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు పర్యటిస్తామని, ఎంపి గా రఘువీర్ రెడ్డి ని గెలిపించడమే ధ్యేయంగా పనిచేస్తామన్నారు. బిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి పెద్ది శ్రీనివాస్ గౌడ్, మైనార్టీ జిల్లా సీనియర్ నాయకులు మదార్ బాబా లు మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ చేస్తానన్న కేసీఆర్ మాటలు నమ్మి పార్టీలో చేరామని, కానీ కెసిఆర్ అవినీతి అక్రమాలు, ఫోన్ ట్యాపింగ్ ల వ్యవహారం ఒక్కొక్కటి గా వెలుగులోకి వస్తున్నడం పై తాము నిరాశ,నిస్పృహలతో పార్టీని వీడుతున్నట్లు తెలిపారు. అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పనితీరు చూసి తాము పార్టీలో చేరేందుకు నిర్ణయించుకున్నామన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో రఘువీర్ రెడ్డిని గెలిపించేందుకు కృషి చేస్తామన్నారు. కౌన్సిలర్ వంగల నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బి ఎల్ ఆర్ ) నాయకత్వంలో పనిచేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు.ఈ సమావేశంలో నీటి సంఘాల మాజీ చైర్మన్ గార్లపాటి శ్రీనివాస్ రెడ్డి, మునీర్,గౌస్ ఖాన్, తులసి, జావిద్, తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 25న జరిగే కెసిఆర్ సభను జయప్రదం చేయండి

## బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య



తుంగతుర్తి ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి): పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 25 న భువనగిరి జిల్లా కేంద్రం లో జరిగే బీఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ రోడ్ షో కార్యక్రమానికి మండలంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలనీ టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పడిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...ప్రతి ఒక్క కార్యకర్త పార్లమెంట్ అభ్యర్థి క్యామ మలేష్ గెలుపు కోసం పనిచేయాలని అన్నారు. వచ్చే నెల 13 న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో ఇప్పటికే ప్రజల్లో కాంగ్రెస్ మీద వచ్చిన వ్యతిరేఖత ను మన పార్టీ అభ్యర్థులకు కలిసి వచ్చే విధంగా నాయకులు,కార్యకర్తలు పని చేయాలని కోరారు.రాష్ట్రం లో రాజకీయ అధికార మార్పిడి జరిగిన ప్రతి సారి వివిధ పార్టీ ల నుండి వలసలు పోవడం సహజమని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ పార్టీకార్యకర్తలు ఎవ్వరు అధైర్యపడవద్దని కార్యకర్తలను, నాయకులను కాపాడడం కోసం మన మాజీ శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ కిషోర్ కుమార్ సిద్ధంగా ఉన్నాడని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్, దశరద,గోపగాని శ్రీను,మల్లెపాక వెంకన్న, తడకమళ్ల రవి,బొంకూరి మల్లేష్,వెంకటేష్, సాయి కిరణ్,మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# రైస్ మిల్లు ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



కోదాడ టౌన్ ఏప్రిల్ 22 ( ప్రజా జ్యోతి): కోదాడ మండల పరిధిలోని తమ్మర లోని శ్రీ ధనలక్ష్మి ఫార్ బాయిల్ రైస్ మిల్లును జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్ రావు సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వం నుండి పొందిన ధాన్యం మిల్లు చెల్లించిన సీఎంఆర్ బియ్యం ను దర్యాప్తు చేశారు. రైస్ మిల్లర్లు పెండింగ్ లేకుండా సీఎంఆర్ బియ్యంను చెల్లించాలని ఆదేశించారు. సీఎంఆర్ బ్8య్యం బకాయిలు ఉన్న మిల్లులపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అధికారులు ఎప్పటికప్పుడు మిల్లుల బియ్యం చెల్లింపులపై నిఘా ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఆర్డిఓ సిహెచ్ సూర్యనారాయణ రైస్ మిల్లర్లు రెవెన్యూ సిబ్బంది ఉన్నారు

# ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలని పోస్ట్ కార్డు ఉద్యమం



కోదాడ టౌన్ ఏప్రిల్ 22 ( ప్రజా జ్యోతి): తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచ నలుమూలలు చాటి చెప్పిన మహనీయుడు ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు కు భారతరత్న అవార్డు ను కేంద్ర ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని ఖమ్మం పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కేతినేని హరిశ్చంద్ర డిమాండ్ చేసారు. సోమవారం కోదాడ పట్టణంలో భారత రాష్ట్రపతి కి పోస్ట్ కార్డు ఉద్యమాన్ని ప్రారంభించి మాట్లాడారు. కోదాడ నియోజక వర్గం నుండి అన్ని గ్రామాల్లో తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పోస్ట్ కార్డులు రాష్ట్ర పతి కి వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహిళా కార్యదర్శి ఉప్పుగండ్ల సరోజ, కోదాడ తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు శ్రీనివాసరావు, గుడిమళ్ల నరసింహారావు, కోటి లక్ష్మి, గుడిమళ్ల దివ్య ,ప్రదీప్ కుమార్ ,రామారావు, విజయరామ్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా యాన్యువల్ అవార్డ్ సెరిమోనీ

## శ్రీ స్వామినారాయణ్ గురుకుల్ అంతర్జాతీయ పాఠశాల




చివ్వెంల ఏప్రిల్ 22(ప్రజాజ్యోతి):చివ్వెంల మండల పరిధిలోని శ్రీ స్వామినారాయణ్ గురుకుల్ అంతర్జాతీయ పాఠశాలలో వార్షిక బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సూర్యాపేట జిల్లా ట్రైని ఎస్పీ రాజేష్ మీనా,చివ్వెంల ఎస్సై శవెంకట రెడ్డి,పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ఆనంద్ డైరెక్టర్ హార్దిక్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.చదువులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన,వివిధ పోటీలలో పాల్గొని ప్రథమ,ద్వితీయ,తృతీయ స్థానాల్లో బహుమతులు సాధించిన విద్యార్థులకు మెమొటోలు,అభినందన పత్రాలు,షీల్డ్ ముఖ్య అతిథుల చేతుల మీదుగా విద్యార్థులకు,ప్రధానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా ట్రైని ఎస్పీ రాజేష్ మీనా మాట్లాడుతూ విలువలతో కూడిన విద్యను అందిస్తున్న శ్రీ స్వామినారాయణ్ గురుకుల్ పాఠశాలల యాజమాన్యాన్ని అభినందించడం జరిగింది. ప్రిన్సిపల్ శ్రీనివాస్ ఆనంద్ మాట్లాడుతూ విద్యార్థులలో ఉన్నటువంటి ప్రతిభను వెలికి తీసి ప్రతిభ ఆధారంగా విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడానికి శ్రీ స్వామి నారాయణ గురుకుల్ పాఠశాల ఎల్లవేళలా ముందంజలో ఉంటుందని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ హార్దిక్,విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి మండల పరిషత్ కార్యాలయం నందు ఉపాధి హామీ పథకం పై సమీక్ష సమావేశం





భువనగిరి,ఏప్రిల్ 22(ప్రజాజ్యోతి): ప్రతి గ్రామములో ఎక్కువ మంది ఉపాది,హామీ పనికి వచ్చే విధంగా సగటు వేతనము,300 రూపాయలు వచ్చే విధంగా,చర్యలు తీసుకోవాలి.ప్రతి నెల నాల్గవ శనివారము పని వారితో రోజ్ గార్ దివస్ సమావేశము ఏర్పాటు,వేసవి ద్రుష్ట్యా మౌలిక వసతులు ఏర్పాటు మొదలగు అంశములపై జిల్లా గ్రామీణా భివృద్ధి అదికారి యం.ఎ.క్రిష్ణన్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 100రోజుల పని దినాలు పని చేస్తే 30.000 సంపాదించవచ్చని అన్నారు. ఈ సమీక్షలో అడిషనల్ డి.అర్.డి.ఒ సురేష్ డిఎల్‌పిఒ శ్రీకాంత్ రెడ్డి భువనగిరి, ఆత్మకూరు మండలముల యం.పి.డి.ఒ లు,యం.పి.ఓలు, ఎపిఓ లు.ఇంజనీరింగ్ కన్సల్టెంట్ లు,సాంకేతిక సహాయకులు కంప్యూటర్ ఆపరేటర్లు పంచాయితీ కార్య దర్శులు, పీల్డ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి హార్దిక సహాయం మాజీ ఎమ్మెల్యే గ్యాదరి కిషోర్



అడ్డగూడూరు, ఏప్రిల్ 21 ప్రజా జ్యోతి న్యూస్ : అడ్డగూడూరు మండలం చౌళ్ళరామారం గ్రామానికి చెందిన మందుల మహేష్ ఇటీవల అకాల మరణం చెందారు ఇట్టి విషయాన్ని స్థానిక బీఆర్ఎస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించి బాధిత కుటుంబానికి ఆయన తన సానుభూతిని వ్యక్తం చేస్తూ, రూ10వేల ఆర్థిక సాయాన్ని బీఆర్ఎస్ మండల నాయకత్వానికి పంపించారు. మాజీ ఎమ్మెల్యే ఆర్థిక సహాయాన్ని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ దర్శనాల అంజయ్యతో కలిసి సోమవారం మృతుని భార్య, పిల్లలకు అందచేశారు మృతుని కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలిపారు ఇంటి పెద్ద దిక్కును కోల్పోయిన ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన కిషోర్ కుమార్ కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు తోట కృష్ణారెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ నాయకులూ పోగుల నర్సిరెడ్డి, తోట పురుషోత్తం, తోట భాస్కర్ రెడ్డి, తలపాక మహేష్, మందుల కిరణ్, తోట నవీన్ కుమార్, కొమ్మిడి అంజిరెడ్డి, మందుల కిరణ్, బాకీ సురేష్, మందుల వేణు, మందుల శ్రీకాంత్, మందుల రోషయ్య, మందుల అయ్యన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక పాఠశాలకు ఫ్యాన్ల పంపిణీ

మునగాల ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి): మునగాల మండల పరిధిలోని రేపాల గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు రేపాల గ్రామానికి చెందిన మొగిలిచర్ల పుల్లయ్య కోటమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు ముగరిచర్ల రమేష్ రెండు ఫెళ్ళను బహుకరించారు. పాఠశాలకు ఫ్యాన్లకు బహుకరించిన మొగిలిచర్ల రమేష్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఇదేవిధంగా ప్రతి ఒక్కరూ సహకరించి పాఠశాల అభివృద్ధికి సహకరించాలని పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు, స్వరూప పాల్గొన్నారు.



# నగదు పట్టివేత

తిరుమలగిరి ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి) : పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని ఈదులపర్రే తండా యువర్ సిస్టర్ స్కూల్ దగ్గర ఏర్పాటుచేసిన చెక్ పోస్ట్ వద్ద బండి మల్లేష్ సన్నాఫ్ లచ్చయ్య విలేజ్ నెల్లుట్ల మండలం లింగాల ఘన్పూర్ చెక్కిన వ్యక్తి వద్ద రెండు లక్షల 47 వేల రూపాయల నగదును పట్టుకొని సీజ్ చేసామని ఎస్సై కే సత్యనారాయణ గౌడ్ తెలిపారు.



# పారదర్శకంగా ధాన్యం కొనుగోళ్లు

**చెల్లింపుల్లో అలసత్యం వద్దు.**
**అకాల వర్షాలు పడుచున్నందున దృష్టి పెట్టండి.**
**జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు.**



చివ్వెంల ఏప్రిల్ 22(ప్రజాజ్యోతి):కేంద్రాల ద్వారా కొనుగోలు చేసిన ధాన్యం సత్వరమే ట్యాగింగ్ మిల్లులకు పంపాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు సూచించారు.సోమవారం చివ్వెంల మండలం వల్లభాపురం లోని పి.ఏ.సి.ఎస్. ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా రైతు చిడిమట్ల వెంకన్న తెచ్చిన ధాన్యాన్ని పరిశీలించి రైతు తో మాట్లాడారు.కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు పారదర్శకంగా జరగాలని అలాగే కేంద్రాలకు రైతులు నాణ్యమైన ధాన్యం తెచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని అన్నారు.జిల్లాలో ఇప్పటివరకు 89,598.280 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని అలాగే చెల్లింపులు దాదాపు రూ.60 కోట్లకు పైగా చేశామని అన్నారు.జిల్లాలో అకాల వర్షాలు పడుచున్నందున తార్పాలిన్లు అన్ని కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలని అలాగే మండల,ప్రత్యేక అధికారులు కేంద్రాలను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లర్లు వెంటనే లారీల ద్వారా దిగుమతి చేసుకోవాలని సూచించారు.కేంద్రాల్లో కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను వెంటనే టాబ్ ఎంట్రీ చేయాలని రైతులకు చెల్లింపుల్లో ఆలస్యం చేయొద్దని సూచించారు.అన్ని కేంద్రాల్లో ధాన్యం శుద్ధి యంత్రాలు, తేమశాతం,కాంటాలు,గొనె సంచులు,తార్పాలిన్లు తప్పక ఉండాలని ఆదేశించారు.తదుపరి కోదాడలో తమ్మర బండపాలెం లోని శ్రీ ధనలక్ష్మి పార్ బాయిల్డ్ రైస్ మిల్ ను తనిఖీ చేసి పెండింగ్ సి.ఎం.ఆర్. సత్వరమే ఎఫ్.సి.ఐకి అందించాలని మిల్లులో గల స్టాక్ ను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ సూర్యనారాయణ,డి.ఎస్.ఓ మోహన్ బాబు,తహశీల్దార్లు కృష్ణయ్య,సాయి గౌడ్,మిల్లు యజమాని ఎన్.నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.



## హనుమాన్ జయంతి శుభాకాంక్షలు - ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి

కొండ మల్లేపల్లి ఏప్రిల్ 22 ప్రజా జ్యోతి: కొండమల్లేపల్లి మండల ప్రజలకు మండల ఎంపీపీ దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి హనుమాన్ జయంతి సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. బలం, ధైర్యం, సంయమనానికి ప్రతీక అయిన హనుమంతుని జయంతి సందర్భంగా మండల ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. పవన్‌పుత్ర దయతో ప్రతి ఒక్కరి జీవితాలు తెలివి తేటలు, విజ్ఞానంతో నిండి ఉండాలి అని వారు ఒక ప్రకటనలో తెలిపారు.

## మహనీయులను స్మరించుకుందాం

**బహుజన ప్రజాశక్తి వ్యవస్థాపక రాష్ట్ర కన్వీనర్ నల్ల లక్ష్మణ్**



భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 22 (ప్రజాజ్యోతి): మహనీయుల ఆశయ సాధనలో ప్రయాణిస్తు వారి త్యాగాలను స్మరించుకుందాం అని బహుజన ప్రజాశక్తి వ్యవస్థాపక రాష్ట్ర కన్వీనర్ నల్ల లక్ష్మణ్ అన్నారు. భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలో మహనీయుల జయంతి కడపత్రం ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బహుజన ప్రజాశక్తి రాష్ట్ర నాయకులు చింతకింది రమేష్ బహుజన ప్రజాశక్తి వ్యవస్థాపక రాష్ట్ర కన్వీనర్ నల్ల లక్ష్మణ్ కౌన్సిలర్ దేవరాయ కుమార్ పోచంపల్లి మండల ఎరుకల సంఘం అధ్యక్షులు దేవరాయ బిక్షపతి దేవరాయ సుధాకర్ దేవరాయ నర్సింహా పుడుత శ్రీరాములు మానుపటి ఇస్తారి బిజిలి సంపత్ బిజిలి కిష్టయ్య దేవరాయ భరత్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

**ఆగి ఉన్న కంటైనర్ క్రిందకు దూసుకు వెళ్లిన కారు.**
**ఉద్యోగానికి వెళ్లాలన్న కంగారులో అతివేగంగా కారు నడపడమే కారణం.**
**మృతులు కృష్ణాజిల్లా వాసులుగా గుర్తింపు.**




మునగాల ఏప్రిల్ 22 ( ప్రజా జ్యోతి): మునగాల మండలం ముకుందాపురం గ్రామం వద్ద ఆగి ఉన్న కంటైనర్ క్రిందకు అధివేగంతో కారు దూసుకు వెళ్లిన ఘటనలో ఇద్దరు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సామినేని నవీన్ రాజా ( 29), సామినేని భార్గవి (24) లకు రెండు సంవత్సరాల క్రితమే వివాహం జరిగిందని, సామినేని నవీన్ రాజా విజయవాడలోని శ్రీ చైతన్య కాలేజీలో లెక్చరర్ గా పని చేస్తూ జీవనం సాగిస్తున్నారని, సోమవారం ఉదయం హైదరాబాదు నుండి విజయవాడకు టీఎస్ 04 ఎఫ్ఏ 6894 షిఫ్ట్ డిజైర్ వాహనంలో ఉదయం 6 గంటల సమయంలో బయలుదేరగా కారును నడుపుతున్న నవీన్ రాజా కాలేజీ కి వెళ్ళాలి అన్న కంగారుతో కారును అతివేగంగా నడుపుతూ మునగాల మండలం ముకుందాపురం గ్రామ పరిధిలోని హెచ్పి పెట్రోల్ బంక్ ముందు ఆగి ఉన్న కంటైనర్ వెనుక నుండి క్రిందికి దూసుకెల్లడంతో కారులో ప్రయాణిస్తున్న నవీన్ రాజా, భార్గవిలు స్పాట్లో చనిపోయారు. ప్రమాద విషయాన్ని తెలుసుకున్న మునగాల సీఐ రామకృష్ణారెడ్డి ఎస్సై వి అంజిరెడ్డి హుటాహుటిన ప్రమాద స్థలానికి చేరుకొని జెసిపి ట్రాక్టర్ల సహాయంతో కంటైనర్ కింద ఇరుక్కుపోయిన కారును బయటకు తీసి కారులో ఇరుక్కుపోయిన మృతదేహాలను బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని మునగాల ఎస్సై వి అంజిరెడ్డి

## బిజెపి పార్టీలోకి భారీగా చేరికలు



నార్కట్ పల్లి: ఏప్రిల్ 22( ప్రజా జ్యోతి) నల్గొండ జిల్లా నార్కట్పల్లి మండలం అక్కినపల్లి గ్రామం నుండి వివిధ పార్టీలకు చెందిన పార్టీ నాయకులు మండలాధ్యక్షుడు కొరివి శంకర్ ఆధ్వర్యంలో 100 మంది యువకులతో మోడీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై టిఆర్ఎస్ పార్టీలో తీర్థం పుచ్చుకున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి పాల్గొన్నారు. పార్టీలో చేరిన వారిలో బిఎస్సి మల్ల అధ్యక్షులు బక్కంటి గణేష్, అక్కనపల్లి బూత్ అధ్యక్షులు మిడి దొడ్డి లింగస్వామి, కాబట్టి సత్తయ్య పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ నరసింహ, జిల్లా నాయకులు పాల్వాయి భాస్కరరావు, మేడమైన శ్రీనివాస్ యాదవ్, వడ్డే గోని రామలింగం తదితరులు పాల్గొన్నారు.



## కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

**పచ్చిపాల వేణు యాదవ్.**

మునగాల ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి): మునగాల మండలం నారాయణగూడ గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ నాయకుడు గడ్డం లింగయ్య తండ్రి గడ్డం గంగయ్య గత బుధవారం అనారోగ్య కారణాలతో మరణించడం జరిగింది ఆయన మరణ వార్త తెలుసుకున్న టిఆర్ఎస్ పార్టీ కోదాడ నియోజకవర్గ నాయకులు పచ్చిపాల వేణు యాదవ్ సోమవారం గడ్డం గంగయ్య చిత్రమాటానికి నివాళులర్పించి ఆయన కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా పచ్చిపాల వేణు యాదవ్ మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఎప్పుడూ అండగా ఉంటూ కంటికి రెప్పలా కాపాడుకుంటామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పత్తిపాల రామకృష్ణ యాదవ్, మునగాల మండల టిఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు గడ్డం లక్ష్మీనారాయణ, నాగరాజు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.ల

## పోగొట్టుకున్న సెల్ ఫోన్‌ను తిరిగి బాధితుడికి అప్పగించిన ఎస్ఐ రామ్మూర్తి



కొండ మల్లేపల్లి ఏప్రిల్ 22 ప్రజా జ్యోతి: పోగొట్టుకున్న సెల్ ఫోన్ ని బాధితుడికి అప్పగించిన కొండ మల్లేపల్లి ఎస్ఐ రామ్మూర్తి. అహ్మద్ అలీ అనే వ్యక్తి మల్లేపల్లి లో తన బంధువుల ఇంటికి పని మీద వచ్చినప్పుడు సెల్ ఫోన్ ను గత నెల తేదీ 04-4-2024 నాడు పోగొట్టుకున్నడు . వారు పోలీస్ స్టేషన్ కు వచ్చి దరఖాస్తు ఇవ్వగా వారి సెల్ ఫోన్ వివరాలను రాష్ట్ర ప్రభుత్వం ఈ మధ్య కొత్తగా తీసుకువచ్చిన సీఈఐఆర్ అనే యాప్ లో నమోదు చేసి అట్టి సెల్ ఫోను దొరికిన వారి వద్ద నుండి రికవరీ చేసి బాధితుడికి అప్పగించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రామ్మూర్తి మాట్లాడుతూ ఎవరైనా వారి యొక్క సెల్ ఫోను ను పోగొట్టుకున్న, దొంగతనానికి గురైన వారు ఫోన్ వివరాలను సీఐఈఆర్ పోర్టల్ లో నమోదు చేసుకోగలరని ఈ పోర్టల్ ద్వారా మొబైల్ తిరిగి పొందే అవకాశం ఉందని ఇట్టి అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోగలరని సూచించారు. అదేవిధంగా ఎవరికైనా మొబైల్ ఫోన్స్ అనుమానిత వస్తువులు లేదా ఇతర విలువైన వస్తువులు దొరికినట్లైతే వాటిని సమీప పోలీస్ స్టేషన్లో అప్పగించాలి అంతేగాని అటువంటి వస్తువులను తమ దగ్గర ఉంచుకోవడం నేరమని వారు తెలిపారు.

## ఆర్థిక సహాయం అందజేసిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి



పెద్దవూర ఏప్రిల్ 22(ప్రజాజ్యోతి) మండలంలోని గర్నెకుంట గ్రామ వాస్తవ్యులు అయినటువంటి బొంగరాల రజిత అనారోగ్యంతో కొన్ని రోజుల క్రితం మరణించిన విషయం తెలుసుకుని వారిని,వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన పాండురంగారెడ్డి వీరితో ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం వైస్ యంపిపి యడవల్లి దిలీప్ రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ శాగం శ్రావణ్ కుమార్ రెడ్డి,చింతపల్లి తాజా మాజీ సర్పంచ్ ప్రభావతి సంజీవరెడ్డి, మాజీ యంపిపి,మాజీ తిరుమలనాథ గుడి చైర్మన్ బుర్రి రామిరెడ్డి,గడ్డం సజ్జన్,కున్ రెడ్డి సంతోష్ రెడ్డి,వంగాల భాస్కర్ రెడ్డి, తేరా అఖిల్ రెడ్డి, మరియు గర్నెకుంట గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## రేపటి కెసిఆర్ రోడ్ షోను విజయవంతం చేయాలి

**మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు**

**మాజీ ఎమ్మెల్యే తిప్పనతో కలిసి ప్రచార రథాలు ప్రారంభం**

మిర్యాలగూడ, ఏప్రిల్ 22, ( ప్రజా జ్యోతి ): ఈనెల 24న మిర్యాలగూడలో ప్రారంభమయ్యే బిఆర్ఎస్ అధినేత రోడ్ షో ను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు కోరారు. సోమవారం పట్టణంలోని పార్టీ కార్యాలయం వద్ద నల్గొండ పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి తో కలిసి ఎన్నికల ప్రచార రథాలను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అధినేత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రచార ప్రారంభం రోడ్ షో కు టిఆర్ఎస్ శ్రేణులు ప్రజలు అత్యధికంగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దామరచర్ల జడ్పిటిసి ఆంగోతు లలిత హాథిరాం, అడవిదేవులపల్లి ఎంపీపీ బాలాజీ నాయక్, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు మోసిన్ అలీ, యువ నేత నల్లమోతు సిద్ధార్థ, కుందూరు వీర కోటిరెడ్డి, నామిరెడ్డి యాదగిరి రెడ్డి, ధనావత్ చిట్టిబాబు నాయక్, పి బాబయ్య, ఎం సుధాకర్, ఎండి షోయబ్ తదితరులు పాల్గొన్నారు.

## పోస్టల్ ఇన్సూరెన్స్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**వడ్లమూడి వెంకటేశ్వరరావు**

అనంతగిరి ఏప్రిల్ 22( ప్రజా జ్యోతి): టాటా ఏఐజి ప్రమాద బీమా కింద కేవలం 399 ప్రీమియం కడితే, 10 లక్షల రూపాయల బీమా పొందవచ్చని జిల్లా తపాల శాఖ సీనియర్ సూపరిండెంట్ వడ్లమూడి వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని కిష్టాపురం గ్రామానికి చెందిన దేశబోయిన లక్ష్మీకాంత ఇటీవల పాము కాటుతో మృతి చెందారు. కాగా ఆమె 399 రూపాయలు చెల్లించి పోస్టల్లో టాటా ఏఐజి ప్రమాద బీమా చేయించుకోవడంతో ప్రమాద బీమా కింద వచ్చిన 10 లక్షల రూపాయల చెక్కును మృతురాలి కుటుంబానికి పోస్టాఫీస్ అధికారులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టాటా ఏఐజి ప్రమాద బీమా పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదే విధంగా వెయ్యి రూపాయల ప్రీమియం కడితే, ప్రమాద బీమా కింద 20 లక్షల రూపాయల బీమా సొమ్ము వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్లు నవీంద్ర నాయక్, రాజేశ్వర రెడ్డి, ఎంవో కోటయ్య, విపిఎం సురేందర్, గ్రామ మాజీ సర్పంచి జానమ్మ, వెంకటప్పయ్య, మోజేషు, రామాంజనేయులు, శ్రీను, నాగేశ్వరావు, శ్రీను, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.




# అన్ని వర్గాల ప్రజలను ఆదుకున్న ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వం

**కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను నట్టేట ముంచింది.**

**తెలంగాణను సాధించి, అభివృద్ధి చేసిన ఘనత బీఆర్ఎస్ పార్టీదే.**

**ఈనెల 24న సూర్యాపేటలో మాజీ ముఖ్యమంత్రి , బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ పర్యటన విజయవంతం**

**కోదాడ నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ , పార్లమెంట్ ఎన్నికల పరిశీలకులు కటికం సత్తయ్య గౌడ్.**

మునగాల ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి): ప్రజాపాలన కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడో మర్చిపోయిందని, పార్టీ చేరికల మీద ఉన్న దృష్టి ప్రజల సమస్యల పరిష్కారంపై లేదని కోదాడ నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ , పార్లమెంట్ ఎన్నికల పరిశీలకులు కటికం సత్తయ్య గౌడ్ అన్నారు. సోమవారం మునగాల మండల కేంద్రంలోని బిఆర్ఎస్



పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....పార్టీ చేరికల మీద ఉన్న శ్రద్ధ ప్రజల సమస్యల మీద కాంగ్రెస్ కు లేదు. డిసెంబర్ 9 పోయి 4 నెలలు అయింది..ఇచ్చిన హామీలు ఏమైనయ్ సిఎం గారు. రైతులకు నట్టేట ముంచి, కష్టాలపాలు చేసిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిది. రెండు లక్షల రుణమాఫీ ఎటుపోయింది..మహిళలకు ఇస్తానన్న 2500 ఎటుపోయాయ్..తులం బంగారం ఏటుపోయింది. కాంగ్రెస్ మోసాలను ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు పిలుపు. కాంగ్రెస్ పాలనకు..బిఆర్ఎస్ పాలనకు తేడా ఏంటో ప్రతి కార్యకర్త భాద్యతగా ప్రజలకు వివరించాలి. గత ఎన్నికల్లో జరిగిన తప్పిదాలను కార్యకర్తలు గ్రహించి ఈ ఎన్నికల్లో ముందుకెళ్లాలి. ప్రతి కార్యకర్త భాద్యతగా గడప గడపకు వెళ్లి కారు గుర్తుకు ఓటువేయాలని ప్రజలను అడగాలన్నారు. ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత వచ్చింది. కేసీఆర్ పాలనే బాగుండేదని గ్రామాలలో చర్చ జరుగుతున్నది. ఇచ్చిన హామీల నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎంపి ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్దంగా ఉన్నారు. పార్టీలో ఉండి ఉన్నతమైన పదవులు అనుభవించి కన్నతల్లి లాంటి పార్టీకి ద్రోహం చేసిన వారిని ప్రజలు విశ్వసించారు. నల్గొండ పార్లమెంట్ ఎన్నికల్లో కార్యకర్తల కృషితో బిఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి గారి గెలుపు కోసం కృషి చేయాలి .కోదాడ నుండి భారీ మెజార్టీ ఇవ్వాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు సుంకర అజయ్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు తొగరు రమేషు, సొసైటీ చైర్మన్లు కందిబండ సత్యం, సీతారాములు, రామ్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి ఉపేందర్, మండల ప్రధాన కార్యదర్శి ఎలక వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 27 నుంచి ఉస్మానియా మసీదులో ఉచిత సమ్మర్ క్యాంపు

మిర్యాలగూడ, ఏప్రిల్ 22, ( ప్రజా జ్యోతి ): ఈనెల 27 నుంచి ఫైజే రషీద్ పేరుతో మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక ఉస్మానియా మజిద్ లో పిల్లలకు ఉచిత సమ్మర్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు జమతే ఉల్మా నియోజకవర్గ అధ్యక్షుడు వలిఉల్లా తెలిపారు. సోమవారం సమ్మర్ క్యాంపు పోస్టర్లను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 6 సంవత్సరాల నుంచి 15 సంవత్సరాల పిల్లల వరకు వారిలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు 20 రోజులపాటు స్థానిక ఉస్మానియా మసీదులో సమ్మర్ క్యాంప్ తరగతులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ తరగతుల్లో ఇస్లామిక్ క్రీడ్,



ఫిక్హ్ ఆఫ్ తహరహత్ అండ్ నమాజ్, ఇస్లామిక్ హిస్టరీ లోపేట్స్ అండ్ సహబహ్ మరికొన్ని ఇస్లామిక్ కోర్సులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఉదయం ఎనిమిది గంటల నుండి పదిన్నర గంటల వరకు తరగతులు నిర్వహించబడుతాయని ఈ అవకాశాన్ని పట్టణ పరిసర ప్రాంతాల ముస్లిం విద్యార్థులు స్వదినియోగం చేసుకోవాలన్నారు. ఉచిత సమ్మర్ క్యాంపు తరగతులు పూర్తయ్యాక పరీక్షలు నిర్వహించబడుతుందని, అందులో ప్రతిభ కనబరిచిన ముగ్గురికి విలువైన సైకిళ్లు బహుమతి అందించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మౌలానా అతిక్కుల్ రెహమాన్, మౌలానా మన్నాన్ ముస్లిం వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు అహ్మద్ చావుస్, కౌన్సిలర్ జానీ, బాబ్ జాని మజీద్ కమిటీ అధ్యక్షులు ఎండి ఇస్మాయిల్, మార్కస్ పాషా, సయ్యద్, నవాజ్, సుల్తాన్, నిసర్, హాఫిజ్, సికిందర్, కరిమోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా కొప్పుల వేణా రెడ్డి జన్మదిన వేడుకలు

**అందరికీ అందుబాటులో ఉండే నాయకుడు వేణారెడ్డి.**

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 22 (ప్రజాజ్యోతి): అందరికీ అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ గత 35 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో నిజాయితీ, నిబద్ధత సేవలందిస్తున్న నాయకుడు కొప్పుల వేణారెడ్డి అని మాజీమంత్రి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రామిరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొప్పుల వేనారెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక రెడ్ హౌస్ లో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేనారెడ్డి తో గత 50 సంవత్సరాలుగా అనుబంధం ఉందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా వైయస్ రాజశేఖర్ రెడ్డితో సహా అనేకమంది ముఖ్యమంత్రులు, మంత్రులు వేనారెడ్డిని పేరు పెట్టి పిలుస్తారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ కాకుండా అన్ని రాజకీయ పార్టీలతో సత్సంబంధాలు కలిగిన నాయకుడు వేనారెడ్డి అన్నారు. సూర్యాపేట తుంగతుర్తి రెండు నియోజకవర్గాల్లో ప్రతి గ్రామంలో 50 మందిని పేరు పెట్టి పిలువగల మేదా సంపన్నుడు వేనారెడ్డి అని కొనియాడారు. పదేళ్లు పార్టీ అధికారంలో లేకున్నా కార్యకర్తలను నాయకులను కంటికి రెప్పల కాపాడుకున్న ఘనత వేనారెడ్డిదే అన్నారు. కాంగ్రెస్ పార్టీలో 35 సంవత్సరాల సుదీర్ఘ అనుభవం ఉన్న వేనారెడ్డి ఉన్నత పదవులు అధిరోహించి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బైరు శైలేందర్, నాయకులు అంజద్ అలీ, చకిలం రాజేశ్వర్ రావు, ధరావత్ వీరన్న నాయక్, పోలగాని బాలు గౌడ్, రుద్రంగి రవి, మాద నవీన్, రావుల రాంబాబు, ఈర్ల వాసు, పోలేపోయిన నరసయ్య యాదవ్, ఆలేటి మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

## విప్లవ పోరాటాలే మార్గం

**పగడాల శివ ప్రగతిశీల యువజన సంఘం పట్టణ కార్యదర్శి**

భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 22 (ప్రజాజ్యోతి): పీడిత ప్రజల స్వేచ్ఛ స్వాతంత్ర్యాలకై, వర్గ రహిత సమాజ నిర్మాణనికి విప్లవ పొరటలే మార్గం అని ప్రగతిశీల యువజన సంఘం పట్టణ కార్యదర్శి పగడాల శివ అన్నారు. భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలో కామ్రేడ్ లెనిన్ 154వ జయంతిని ఘనంగా నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ దేశంలో జరుగుతున్న దోపిడీకి వ్యతిరేకంగా నాటి నుండి నేటి వరకు సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ప్రతిఘటన పోరాట సిద్ధాంత వెలుగులో అనేక పోరాటాలను కొనసాగించిందన్నారు. కామ్రేడ్ లెనిన్ స్ఫూర్తితో వర్గ రహిత సమాజ నిర్మాణం కోసం భూమి, బుక్తి, విముక్తి కోసం నూతన ప్రజాస్వామిక విప్లవమే లక్ష్యంగా పోరాడి అనేక మంది తమ విలువైన ప్రాణాలను అర్పించారన్నారు. ఈ కార్యక్రమంలో పోచంపల్లి పట్టణ నాయకులు పి సతీష్, మహేందర్ ,సాయినాథ్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

